క్లుప్తంగా

నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉంటా



రిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడుతున్న గజేందర్

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. ఇటీవల మండలంలోని గుత్పాల గ్రామంలో పర్యటించి కిడ్నీ బాధితులకు తన సొంత ఖర్చులతో మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం ఆడే గజేందర్ బృందం సభ్యులు ప్రైవేట్ వాహనంలో కిడ్నీ బాధితులను జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్‌లను కోరారు.

అభివృద్ధిపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై దృష్టి సారించాలని బీఆర్‌ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు సాజిదొద్దీన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి జోగు రామన్న వేలకోట్ల రూపాయలతో ఆదిలాబాద్ అభివృద్ధిని చేసి చూపించారని అన్నారు. 200 యూనిట్ల కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధుల పింఛన్లు, రేషన్ కార్డులపై దృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్ర పోతుందన్నారు. ఆదిలాబాద్ కమాన్‌కు కట్టిన కాంగ్రెస్ ఫ్లెక్సీలను అధికారులు తొలగించకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు చందాల రాజన్న, దమ్మపాల్, తన్వీర్, బుట్టి శివ, సంతోష్, అయ్యూబ్, ఆసిఫ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న ఎంవీఐలు

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ఎంవీఐలు అల్లే శ్రీనివాస్, విద్యాధర్ రెడ్డిలు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం భోరజ్ అంతరాష్ట్ర రోడ్డు రవాణా చెక్‌పోస్ట్ వద్ద వాహనాదారులకు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించకపోవడంతో ప్రమాదాలు జరిగిన సమయంలో మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న పూర్వవిద్యార్థులు

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(బి) గ్రామానికి చెందిన శివాంగి అనే బాలిక గత కొన్ని రోజుల నుంచి తలసేమియాతో బాధపడుతోంది. కాగా.. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2007–08వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు గురువారం బాధిత కుటుంబానికి రూ. 21 వేల ఆర్థిక సాయం అందచేశారు. కార్యక్రమంలో శివ, మురళి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

నార్నూర్: ఏజెన్సీలో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 20న ఐటీడీఏ ఎదుట చేపట్టే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు పూసం ఈశ్రు అన్నారు. గురువారం మండలంలోని భవాని గుడాలో ఆదివాసీ గిరిజనులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. ఏజెన్సీలో ఐదో షెడ్యూల్ ప్రకారం 1/70, ఎల్‌టీఆర్, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుండా అధికారులు తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. ఆదివాసీలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చేలకు ‘ఉపాధి’ బాటలు



ఈదారి కరత్వాడ ప్రాజెక్టు ఎడమ కాలువ పక్కను నుంచి పంట చేలకు వెళ్తుంది. దాదాపు 200 ఎకరాలకు పైగా భూములున్నాయి. దాదాపు 50 నుంచి 80 మంది రైతులు ఈదారి గుండానే తమ చేలకు వెళ్తారు. దారి వెంబడి నడవాలంటే ఇబ్బంది పడుతున్నారు. ఇక వర్షాకాలంలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. పంటలను ఇంటికి, మార్కెట్‌కు తరలించాలంటే వాహనాలు, ఎడ్లబండ్లు వెళ్లలేని పరిస్థితి.



బోథ్ శివారులో అధ్వానంగా రైతులు వెళ్లేదారి

- ఉపాధిహామీ పథకంలో భాగంగా నిర్మాణం
- తీరనున్న రైతుల కష్టాలు

బోథ్: రైతులు తమ పంట పొలాలకు సులభంగా వెళ్లేందుకు మార్గం సుగుమం కానుంది. జిల్లాలో అనేక చోట్ల తమ పంట చేలకు వెళ్లేందుకు సరైన దారులు లేవు. పండిన పంటను తమ ఇళ్లకు తెచ్చుకునేందుకు రైతులు నానా ఇబ్బంది పడుతున్నారు. ఈక్రమంలో ప్రభుత్వం రోడ్లను బాగు చేయించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల వెచ్చించి మట్టి రోడ్లను నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది. దారులు బాగు పడితే వ్యవసాయంతో పాటు పంటను సులువుగా ఇంటికి, మార్కెట్‌కు తీసుకువచ్చే వీలు కలుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గానికి రూ. 2 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నారు. కాగా వచ్చే మార్చి 31లోపు పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

జిల్లాకు రూ. 4.5 కోట్లు మంజూరు..

జిల్లాలో ఆదిలాబాద్, బోథ్, కొంత భాగం ఖానాపూర్ నియోజకవర్గాలు ఉన్నాయి. చేలకు రోడ్డు నిర్మాణానికి ప్రతీ నియోజకవర్గానికి రూ. 2 కోట్ల నిధులు ప్రభుత్వం వెచ్చించనుంది. జిల్లాలో 81 రోడ్లుకు రూ. 4.5 కోట్లు మంజూరయ్యాయి. 12 నుంచి 15 అడుగుల వెడల్పుతో రోడ్డును నిర్మించనున్నారు. దారికి ఇరువైపులా మీటరు వెడల్పుతో తవ్వి రోడ్డు నిర్మాణం చేయనున్నారు. మట్టిపై మొరం వేసి, రోలర్‌తో చదును చేయనున్నారు. రోడ్లపై కంకర వేసి దారులను పటిష్ఠం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కాగా కిలోమీటరుకు రూ. 10 లక్షలు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పనులను మార్చి 31లోపు పూర్తి చేయనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. కాగా ఈ పనులను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చేయించనుంది. దీంతో రైతులు తమ చేలకు సులువుగా చేరుకుని, తమ పంటలను ఇంటికి, మార్కెట్‌కు తీసుకువచ్చే అవకాశం ఉంది.

ఇబ్బంది పడుతున్నాం



దారులు బాగా లేకపోవడంతో రైతులు తమ చేలకు వెళ్లలేకపోతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో బురదతో ఇబ్బంది పడుతున్నారు. పండిన పంటలను మార్కెట్‌కు తీసుకురావడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ట్రాక్టర్లు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది – **విజయ్ కుమార్, బోథ్**

త్వరలోనే పనులు పూర్తి చేస్తాం

జిల్లాలో మార్చి 31లోపు ఉపాధిహామీ పనులు పూర్తి చేస్తాం. జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పనులు నిర్వహిస్తున్నాం. చేలల్లోకి రోడ్ల నిర్మాణాన్ని చేపడతున్నాం. దీని వల్ల రైతులు చేలల్లోకి వెళ్లడానికి ఇబ్బందులు ఉండవు.

– **రాథోడ్ రవీందర్, డీఆర్‌డీవో, ఆదిలాబాద్**

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి



లోగో ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆదిలాబాద్ విభాగానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. చాలా మంది విద్యార్థులు, యువతీ, యువకులు తమకంటూ ఒక ప్రత్యేకమైన లక్ష్యం లేకుండా సమాజంలో పెడదారిపడుతున్నారన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాల వైపు పయనించాలంటే నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ జిల్లా గ్రూపును ఆయన ప్రశంసించారు. వసతి గృహాలు, పాఠశాలలు, కాలేజీల్లో ప్రేరణ తరగతులు నిర్వహించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ ఆదిలాబాద్ అధ్యక్షుడు గూడెం వినోద్, కుమార్, ప్రధాన కార్యదర్శి మధుకర్, వర్కింగ్ ప్రసిడెంట్ సాయికృష్ణ, విజయభాస్కర్, మధుకర్, సాయి పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన సభ్యులు

బోథ్: మండలంలోని కౌట(బి) గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని రాష్ట్ర నాయకులు కూడాల స్వామి, అన్నెపాక అశోక్, కారెం రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలెపు గంగయ్య, ఉపాధ్యక్షుడిగా పర్ల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం గంగాధర్, కార్యదర్శిగా పోనకంటి జైపాల్, సంయుక్త కార్యదర్శిగా జొన్నల సాయన్న, ప్రచార కార్యదర్శిగా నల్ల హరికాంత్, కోశాధికారిగా అడ్యాల జ్ఞానేశ్వర్, సభ్యులుగా గంగాధర్, భూమన్న, బిక్క నవీన్, బెక్కం రాజు, కడుదార హారిస్, కల్లూరి సుభాష్, బీరెల్లి గంగాధర్, తోట చిన్న గంగయ్య, బేక్కం కరుణాకర్, దూలూరి అనిరుద్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



నాగ్‌పూర్ జట్టుకు కప్ అందజేస్తున్న బ్రహ్మానంద్

గుడిహత్నూర్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఛత్రపతి శివాజీ మహారాజ్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీల ముగింపు వేడుకలో పాల్గొని మాట్లాడారు. మండలంలో క్రీడాభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామన్నారు. చివరి రోజు పోటీలను వీక్షించడానికి వేల సంఖ్యలో వచ్చారు. హైదరాబాద్, భద్రాచలం, నాగ్‌పూర్ జట్ల మధ్య జరిగిన చివరి మ్యాచ్‌లు ఎంతో ఉత్కంఠభరితంగా సాగాయి. ఈపోటీల్లో నాగ్‌పూర్ జట్టు మొదటి బహుమతి కింద రూ.51 వేలు, రెండో బహుమతి భద్రాచలం జట్టు రూ.31వేలు, మూడో బహుమతి హైదరాబాద్ జట్టు రూ.15వేలు గెలుచుకున్నాయి. ఆయా జట్లకు మెడల్స్‌తో పాటు కప్‌లు అందజేసి అభినందించారు. రైల్వే బోర్డు సభ్యుడు గణేశ్ భోసారే, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆడే శీలా, శైలేందర్, జాదవ్ రాజేంద్రప్రసాద్, గజానంద్, నిర్వాహకులు చందాపురే కైలాస్, కేంద్రే విఠల్ పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు



బహుమతులు అందిస్తున్న ఎస్సై దివ్యభారతి

బేల: భవిష్యత్ తరాల కోసం ఆనవాయితీగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ఎంతో గుర్తింపుగా ఉంటాయని ఎస్సై దివ్యభారతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 42మంది పాల్గొనగా.. విజేతలకు బహుమతులు అందజేశారు. దీంతో పాటు మిగతా వారికి కన్సోలేషన్ బహమతులు అందజేశారు. కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సవాపురే విలాస్, మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, సామ రూపేష్‌రెడ్డి, గోడే అవినాష్, వరప్రసాద్‌రావు, రవి, గుండవార్ అనోజ్, శైలేష్, గాడేవార్ ప్రమోద్, గోరే విశాల్, ఉప్పలవార్ కార్తీక్, దుపాత్రే శివ, అకాష్, కన్యరాజు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో చెత్తాచెదారం



గ్రామంలో సేకరించిన చెత్తాచెదారాన్ని సేంద్రియ ఎరువుగా మార్చాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రతీ గ్రామానికి డంపింగ్‌యార్డులను నిర్మించింది. అందులో వేయాల్సిన చెత్తను పంచాయతీ సిబ్బంది గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా పడేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా చెత్తచెదారంతో నిండి డంప్‌యార్డును తలపిస్తోంది. మావల మండల కేంద్రంలోని హరితవనం ఎదుట గల అటవీ ప్రాంతంలోని దుస్థితి ఇది.

– సాక్షి, ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

సీపీఐ జిల్లా కార్యదర్శిపై ఫిర్యాదు

బోథ్: సీపీఐ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డిపై బోథ్ ప్రెస్‌క్లబ్ సభ్యులు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విలేకరులను హెచ్చరిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలతో ఉన్న వీడియోను విడుదల చేశారు. విలేకరులకు ప్రతిఫలం చూపిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డి వెంటనే విలేకరులకు క్షమాపణలు చెప్పాలని ప్రెస్‌క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. మానవ హక్కుల కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేస్తామన్నారు.

భగవద్గీత అందజేత

బోథ్: జైహింద్ గ్రూప్ ఆధ్వర్యంలో గురువారం బోథ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌లకు భగవద్గీత అందజేశారు. భగవద్గీత ప్రతీ రోజూ చదవడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని సీఐ, ఎస్సై పేర్కొన్నారు. కార్యక్రమంలో జై హింద్ గ్రూప్ సభ్యులు మునిగెల శ్రీధర్, జాదవ్ పవన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పుస్తకాల పంపిణీ

ఇచ్చోడ: మండలంలోని బోరిగామలో గురువారం గురుదాస్ శంకరయ్య ఆధ్వర్యంలో హన్‌మాన్ చాలీసా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ గ్రామలో హన్‌మాన్ చాలీసా పఠనం జరుగాలనే ఉద్దేశంతో గత కొన్ని రోజులుగా పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కష్టపడితే ఏదైనా సాధ్యమే



మారోతిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నార్నూర్: కష్టపడితే పేదరికం అడ్డు రాదని, ఏదైనా సాధించవచ్చని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారోతి అన్నారు. గురువారం గాదిగూడ మండలంలోని పున్నగూడ గ్రామస్తులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. నిరుపేద కార్యకర్తను గుర్తించి ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెందూరు సంతోష్, రమేశ్, సిడాం ఆనంద్ రావు, తెలంగాణ రావు, రవీందర్, నగేందర్, కిషన్ పాల్గొన్నారు.

వివరాలు సక్రమంగా నమోదు చేయాలి



సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్



సర్వే తీరును పరిశీలిస్తున్న అధికారి

ఇంద్రవెల్లి: ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కోసం అర్హుల గుర్తింపు కోసం చేస్తున్న సర్వే వివరాలను సక్రమంగా నమోదు చేయాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రారంభించిన సర్వేను పరిశీలించారు. ప్రతీ ఇంటికి వెళ్లి సర్వే చేయాలన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, ఈవో సంజీవ్‌రావ్, గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. గురువారం మండలంలోని ముఖరా(కె), ముఖరా(బి) గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారుల సూపర్ చెక్ నిర్వహించారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు లేని వారి పేర్లను నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

నేరడిగొండ: రైతుభరోసా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ ఎంఏ కలీమ్ అన్నారు. గురువారం మండలంలోని వాంకిడి, కొర్టికల్, రోల్‌మామడ, శంకరాపూర్, కుమారి గ్రామాల్లో వ్యవసాయశాఖ మండల అధికారి కృష్ణవేణితో కలిసి సర్వే పనులను పరిశీలించారు. రెండు విడతల్లో కలిపి ఎకరాకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయాన్ని డీబీటీ పద్ధతిలో అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్‌ఐలు నాగోరావ్, సాయిరాం, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి, సౌజన్య, శశికాంత్, అపర్ణ, జైపాల్, గజేందర్, రైతులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాన్ని మరవద్దు



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

నార్నూర్: సంస్కృతి, సంప్రదాయానికి ఆదివాసీ గిరిజనులు మరవద్దని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఖందేవ్ ఆలయంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివాసీ సంప్రదాయం ప్రకారం తొడసం ఆడపడుచులకు కట్నం వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తరతరాలుగా వస్తున్న సంస్కృతీ, సంప్రదాయాలను నేటి తరానికి అందేలా చూడాలన్నారు. ఖందేవ్ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ యువ నాయకుడు కోర్వేళ్ల మహేందర్, ఎత్మారావు, తొడసం వంశీయులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నేరడిగొండ: కుప్టి(కె)ను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ కుప్టి(కె), గాంధారి గ్రామస్తులు గురువారం డీపీవో శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. కుమారి గ్రామపంచాయతీ పరిధిలో అనుబంధ గ్రామాలుగా ఉన్నాయని, భౌగోళికంగా కుమారి గ్రామపంచాయతీ పెద్ద గ్రామపంచాయతీగా ఉన్నందున తగు విధంగా పాలన, అధికార సౌకర్యాలు అందడం లేదదన్నారు. రెండు గ్రామాల జనాభా కలిగి 600 వరకు ఉంటుందన్నారు. వెంటనే నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు ఆత్రం లక్ష్మణ్, గ్రామస్తులు నక్క లక్ష్మణ్, వడ్ల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి



సన్మానిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవాలని యాదవ సంఘం నాయకులు అన్నారు. ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 30 మంది యాదవ యువతీ, యువకులను సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. రానున్న నోటిఫికేషన్‌లలో యువత లక్ష్య సాధన కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అసుర హన్మాండ్లు యాదవ్, నారాయణ యాదవ్, మహేందర్ యాదవ్, గొర్ల రాజు యాదవ్, మంచాల మల్లయ్య యాదవ్, భీమన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

ఒకరి అదృశ్యం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్‌కు చెందిన సాయిరాం అనే 25 ఏళ్ల వ్యక్తి ఈనెల 15న అదృశ్యమైనట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. వృత్తి రీత్యా ఆటో నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. చుట్టుపక్కల గాలించినా ఆచూకీ లభించకపోవడంతో గౌరి రీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఆటో సీజ్

ఆదిలాబాద్‌రూరల్: పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోను సీజ్ చేసినట్లు ఆదిలాబాద్‌రూరల్ ఎస్సై ముజాహిద్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. తలమడుగు మండలంలోని ఉండం గ్రామానికి చెందిన షేక్ కలీమ్ పాషా తన ఆటోలో పరిమితికి మించి 12 మంది ప్రయాణికులను తరలిస్తుండగా గురువారం రాంపూర్ సమీపంలో పట్టుకోవడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు.

పరామర్శ

బోథ్: మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. బోథ్ మండల కేంద్రానికి చెందిన లింగంపెల్లి రమేశ్, వంజరి శేఖర్, ఇప్ప పోతరెడ్డిలు మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించారు.

రమేశ్ సేవలు మరువలేనివి

ఆదిలాబాద్‌టౌన్: బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రోకండ్ల రమేశ్ సేవలు మరువలేనివిని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్‌టౌన్: సీనియర్ సిటిజన్స్ సంఘం సభ్యులు మాజీ ఎమ్మెల్యే జోగు రామన్నను మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇజ్జగిరి నారాయణ, సాజిదొద్దీన్, మెట్టు ప్రహ్లాద్, దమ్మపాల్, నవతే శ్రీనివాస్ పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

నేరడిగొండ: యువ నాయకుడు రాథోడ్ రాజశేఖర్ తన తండ్రి రాథోడ్ గుండాజీ జ్ఞాపకార్థం క్రీడాకారులకు గురువారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. మండలంలోని బొందిడి గ్రామంలో జరుగుతున్న బొందిడి ప్రీమియర్ లీగ్ సీజన్–1 లో యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జట్టు కెప్టెన్ కల్యాణ్, లీగ్ నిర్వాహకులు ఆడే ఆత్మారాం, మిథున్, క్రిష్ణ, కుమార్, దత్త, జి.కుమార్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.